ఎనిమిది దశాబ్దాల తర్వాత అరంగేట్రం చేసిన చోటే అవకాశం

ఉమయాల్‌పురం కె.శివరామన్

చదవాలి : సంగీత కళాకారులు అరంగేట్రం చేసిన చోట మళ్లీ ప్రదర్శన ఇవ్వడమనేది సాధారణమేనైనా ఎనిమిది దశాబ్దాల తర్వాత అలాంటి అవకాశం లభించడం చాలా అరుదు. ఆ భాగ్యం మృదంగ విద్వాంసుడు ఉమయాల్‌పురం కె.శివరామన్‌కు ఇటీవల తన 90వ పుట్టినరోజున కుంభకోణంలో లభించింది.

మొదటి ప్రదర్శన ఇక్కడే

ఆయన పదేళ్ల వయసులో మొదటి ప్రదర్శన కుంభకోణం కాళహస్తీశ్వర్ ఆలయంలో ఇచ్చారు. మృదంగంలో ఆయన మొదటి గురువు అరుపతి నటేశ అయ్యర్ ఆలయానికి ఆనుకుని ఉన్న ఆగ్రహారంలో ఉండేవారు. గాయకుడు శ్రీనివాస్ అయ్యంగార్‌కు సహ వాద్యకారుడిగా పాల్గొన్నారు. వేదారణ్య కృష్ణమూర్తి వయోలిన్, శివరామన్ గురువు కంజీరతో సహకారాన్ని అందించారు. ఆయనకు చిన్నప్పటి నుంచే పెర్కషన్ వాద్య పరికరాలంటే ఇష్టం. అది గ్రహించిన అమ్మమ్మ కుంభేశ్వర్ ఆలయంలో మొదటిసారి కంజీర కొనిచ్చారు.

దైవానుగ్రహం

కాళహస్తీశ్వరర్ ఆలయానికి తిరిగి రావడం, కచేరీలో పాల్గొనడం 'దైవిక పిలుపు'గా గుర్తు చేసుకున్నారు. కుంభకోణానికి చెందిన స్వామినాథన్ ఆలయంలో ప్రదర్శన ఇవ్వాల్సిందిగా లేఖ రాశారని, చిరునామా సరిగా లేదని, పోస్టుమాన్ పద్మశ్రీ అనే పిలుచుదుతో ఉన్న పేరును గమనించి చెన్నైలోని మ్యూజిక్ అకాడమీకి అందజేశారని శివరామన్ చెప్పారు. అక్కడి నుంచి చిరకిరీ తనకు అందిందని, అలా చేరడమే దైవానుగ్రహంగా భావిస్తున్నానని అన్నారు.

రెండో ప్రపంచయుద్ధం..

రెండో ప్రపంచయుద్ధం సమయంలో కుంభకోణానికి ప్రముఖ సంగీతకళాకారులతో తాను కూడా తరలి వెళ్లానని ఆయన గుర్తు చేసుకున్నారు. దాలీర్ వీధిలో ఉన్న ఉమయాల్‌పురం స్వామినాథ అయ్యరేను కలిసే అవకాశం లభించిందని, ఆయన కృష్ణభాగవతార్ శిష్యుడు, త్యాగరాజు ప్రత్యక్ష శిష్యుడని చెప్పారు.కుంభకోణంలోని పట్టణ ఉన్నత పాఠశాల (ప్రధానోపాధ్యాయుడు కాళహస్తీశ్వరర్ అలయంలో ప్రదర్శన ఇచ్చిన రోజున తన ఎస్ఎస్ఎల్సీ సర్టిఫికెట్ను లామినేట్ కాపీ అందించారని, అది చాలా ఆనందం కలిగించిందన్నారు.మృదంగ విద్వాంసుడు పాల్‌గాట్ మణి అయ్యర్ ఇచ్చిన సలహా మేరకు మృదంగం వాయించే వ్యక్తిగా మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించడంతో 1955లో శివరామన్ చెన్నై(అప్పటి మద్రాసు) వచ్చినట్లు చెప్పారు.

పేదలకు వరం సీఎం సహాయ నిధి

మంత్రాలయం తెదేపా ఇంచార్జీ వర్యులు రాఘవేంద్ర రెడ్డి

ఆర్థికంగా కుంగిపోతున్న కుటుంబానికి అండగా తెలుగుదేశం

యువ నాయకులు నతీష్ నాయుడు

మంత్రాలయం : మంత్రాలయం నియోజకవర్గం మాధవరం తెదేపా కార్యాలయంలో సీఎం చెక్కుల పంపిణీ చెయ్యడం జరిగినది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడు విదతలో పంపిణీ చెయ్యడం జరిగినది. ఏడో విదతలో 8,36,310 రూ లబ్ధి దారులకు చెక్కులు అందచేశారు.సహాయం నిధి ద్వారా కుల మత ప్రాంత అతీతంగా అందిస్తున్నామని ప్రతి ఒక్కరు దీని సద్వినియోగం చేసుకోవాలని, ఇంతటి మహాత్తరమైన కార్యక్రమం అందిస్తున్న మన ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడి గారికి రుణపడి ఉన్నామని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

విజయ్ ప్రచారసభకు అందరూ ఆహ్వానితులే: సెంగోట్టైయన్

విల్లివాక్కం : ఈరోడ్ జిల్లా విజయమంగళంలో నిర్వహిస్తున్న విజయ్ ప్రచారసభకు పాసెస్ అవసరం లేదని, అందరు పాల్గొనవచ్చని టీవీకే నిర్వాహక కమిటీ చీఫ్ కన్వీనర్ సెంగోట్టైయన్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈరోడ్ పోలీసు శాఖ విధించిన నిబంధనల మేరకు 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, 24 అంబులెన్స్‌లు, 72 మంది వైద్యులు, 120 మంది నర్సులను పూర్తి వైద్య పరికరాలతో సిద్ధం చేశామన్నారు. 20 తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేశామని, హేజరయ్యేవారందరికీ బాటిళ్లు అందిస్తామని చెప్పారు. పార్కింగ్ కోసం 60 ఎకరాలు కేటాయించామన్నారు. 1,700 మంది పోలీసులు భద్రతా విధులు చేపడతారని, 3 అగ్నిమాపక వాహనాలు తయారుగా ఉంటాయన్నారు. ప్రచారసభకు 14 ముఖద్వారాలు ఉన్నాయన్నారు. 10 వేలమంది కార్యకర్తలు, 25 వేలమంది ప్రజలు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. పాసు, క్యూఆర్ కోడ్ లాంటివి లేవన్నారు.

పోలీసుల ఆంక్షలు

టీవీకే ప్రచారసభకు పోలీసులాశ నిబంధనలు విధించింది. విజయ్ ప్రచార వాహనం చుట్టూ నాలుగు వైపులా సుమారు 50 అడుగుల దూరం గ్యాప్ ఉండాలి. ప్రజలు, పార్టీ కార్యకర్తలకు తాగునీటి సౌకర్యం కల్పించాలి. వినతిలో పేర్కొన్న మేరకు కార్యకర్తలు, ప్రజల సంఖ్య మించకూడదు. అగ్నిమాపక వాహనం, అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు.

పాఠశాలకు సెలవు

టీవీకే ప్రచారసభాస్థలికి సమీపంలో ఉన్న భారత్ మెట్రిక్యులేషన్ ప్రైవేట్ పాఠశాలకు 18న సెలవు ప్రకటించారు. ఆ రోజు జరగాల్సిన పరీక్షను 26కి వాయిదా వేసినట్లు పాఠశాల నిర్వాహకం వెల్లడించింది.

ఓర్వకల్లు పోలీసు స్టేషన్‌ను వార్షిక తనిఖీ

విక్రాంత్ పాటిల్,కర్నూలు జిల్లా ఎస్పీ

కర్నూలు: ఓర్వకల్లు పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళ వారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతు లు,నిందితుల అరెస్టు,కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణం గా పరిశీలించారు.రోడ్డు ప్రమాదాల నివా రణ చర్యల గురించి ఆరా తీశారు.(డ్రంకెన్ డ్రైవ్,ఒపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక దృష్టి సా రించి తనిఖీలు చేపట్టాలన్నారు.కేసులు నమోదుచేసి శిక్షలు పడేవిధంగా చేయాల న్నారు.(ప్రాపర్టీ కేసులను చేధించి,రికవరీ లు చేయాలన్నారు.బిజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు.బాధితులు పోలీసుస్టేష న్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్య లకు పరిష్కారం చూపాలన్నారు.సైబర్ నే రాలపై,మహిళల చట్టాలపై ప్రజలకు అవ గాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం లో కర్నూల్ డీఎస్పీ జె.బాబు ప్రసాద్,క ర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయు డు,డి సీ ఆర్ బీసిఐ గుణశేఖర్ బాబు,ఓ ర్వకల్లు ఎస్సై సునీల్,సిబ్బంది పాల్గొన్నా రు.

వైద్యానికి సాయం అందించండి

కలెక్టరేట్ వద్ద కౌశిక, బంధువులు

కాంచీపురం : తమ కుమార్తెకు సాయం అందించాలని కాంచీపురానికి దంపతులు కలెక్టర్‌ను వేడుకున్నారు. కాంచీపురం మున్సిపల్ కార్పొరేషన్ తాయారక్కుల ఎంజీఆర్‌నగర్‌కు చెందిన సెల్వ కుమార్, శకకళకు 2017లో వివాహమైంది. 2018లో కౌశిక అనే కుమార్తె జన్మించింది. ఏడాది తర్వాత బాలిక వెవులు, కళ్ళు, కాలేయం సహా ఇతర శరీర భాగాల అభివృద్ధిలో మార్పు కనిపించింది. తల్లిదండ్రులు చెన్నై, ఎగ్మూర్‌లోని పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు జన్యుపరమైన లోపం ఉందని నిర్ధారించారు. చికిత్స నిమిత్తం అనేక ప్రాంతాలకు తీసుకెళ్లినా ఫలితం కనిపించక పోవడంతో మళ్లీ ఎగ్మూర్ పిల్లల ఆసుపత్రికి వచ్చారు. అక్షర వారానికి రూ.2 లక్షల విలువైన సూదిమందు ఇస్తూ వచ్చారు. ఆసుపత్రి, స్వచ్ఛంద సేవా సంస్థల తరఫున ఏడాది పాటు రూ.65 లక్షల విలువైన సూదిమందులు వేయించారు. బాలిక కోలుకుంటుందగా మళ్లీ సమస్య తలెత్తడంతో సాయం కోసం జిల్లా కలెక్టర్ కలైసెల్విని కలిసి వినతిపత్రం సమర్పించారు.

మహిళా ఎస్సై బలవన్మరణం: ఎస్సై సస్పెన్షన్

అంధోనిమాతా, రంజిత్‌కుమార్



రెడిహిల్స్ : విరుదునగర్‌కు చెందిన అంధోనిమాతా(31) తిరువళ్లూరు జిల్లా అంబత్తూరు పోలీసుస్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్నారు. ఈమెకు విరుదునగర్‌కు చెందిన యోవాన్‌తో 2015లో వివాహం కాగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా భర్తతో విడిపోయిన ఆమె అంబత్తూరుకు సమీపం కృష్ణాపురంలో ఉంటున్నారు. అదివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని, పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. అంధోనిమాతా మీంజూరులో ఎస్సైగా పనిచేస్తున్న రంజిత్‌కుమార్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. వారి మధ్య విభేధాలు రావడంతో బలవన్మరణానికి పాల్పడినట్లు తేలింది. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు రంజిత్‌కుమార్‌పై కేసు నమోదు చేశారు. ఆవిడ పోలీసు కమిషనర్ దర్యాప్తు చేపట్టి రంజిత్‌కుమార్‌ను మంగళవారం సస్పెండ్ చేశారు.

నంద్యాల జిల్లా జెసి, డీఈవో, డిఆర్ఓ లను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని

కర్నూల్ : నంద్యాల పట్టణంలోని, జిల్లా కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్(జెసి) కె.కార్తీక్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, డిఆర్ఓ రాము నాయక్ లను ఏపీ ఈడబ్ల్యూఐడిసీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాలు కప్పి, పూల బొకేలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎడుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేయాలని, సంపూర్ణ అక్షరాస్యతకు పాటుపడాలని కోరారు. అదేవిధంగా చదువుకోవడానికి, క్రీడలలో రాణించడానికి ఆర్థిక స్తోమత లేని పేద విద్యా (విద్యార్థులకు) కుసుమలకు, పేద క్రీడాకారులకు అన్ని విధాలుగా తమ సహాయ, సహకారాలు అందించి చేయూతనివ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి చాలా పెద్దపీట వేసిందన్నారు ఎందుకంటే దేశ అభివృద్ధి విద్యపైనే ఆధారపడి ఉంటుందన్నారు. అందువలన కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్న వారందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు.

వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగస్తులతో దద్దరిల్లిన కలెక్టరేట్

కర్నూల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక పిలుపుమేరకు మంగళవారం డిసెంబర్ 16న రాష్ట్రములోని అన్ని కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు అందులో భాగంగా కర్నూల్ నగరం కలెక్టర్ కార్యాలయం ముందు వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులతో వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరిఫ్ భాష జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జీ.ఓ.నెం.36 వెంటనే అమలుపరిచి 2019, 2024 తాలుకు పెండింగ్ లో ఉన్న వేతన సవరణలు చేసి, అప్పటి నరకు మధ్యంతర భృతి ఇవ్వాలి.ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ సీలింగ్ విధించి 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు. గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు చేయాలి.సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి.ఉద్యోగులకు 5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా ను కల్పించి, ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారమ లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్యూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలి.2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులందరిని పర్మనెంట్ చేసి వారికి కూడ హెచ్.ఆర్ పాలసీని అమలు చేయాలి.అనేక సంఘాలలో ఉద్యోగుల జీతాలత్యాలను డ్యూటు పద్ధుల నందు ఉంచడం జరిగింది. ఈ డ్యూటు పద్ధులను రద్దు చేయ్యాలి.పి.ఏ.సి.ఎస్ ద్వారా కాకుండా జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలను డైరెక్ట్ గా ఇస్తున్నారు. దీని వలన రైతులకు సరైన సమయంలో అప్పు దొరక్క పోవడమే కాకుండా ఆ పిరయ పి.ఎ.సి. యన్ నిర్వీర్యం అయిపోవిచున్నవి. ఈ విధానాన్ని మార్చు చేసి అన్ని సేవలు సహకార సంఘాల ద్వారా రైతులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలి.సహకార సంఘాలు చెల్లించిన షేరు ధనంపై డివిడెండ్ కనీసం 6 శాతం చెల్లించాలి.గత అనేక సంవత్సరాల నుండి చెల్లించవలసిన డివిడెండ్ వెంటనే చెల్లించాలి.సహకార సంఘాల సిబ్బంది బదిలీలకు మేము వ్యతిరేకం కాదు.ఈ బదిలీలు జరగాలంటే డి.ఎల్.ఎన్.ఎఫ్ ను అప్గ్రేడ్, డిసిసిబీలు పి.ఎ.సి.యస్ లతో ఏర్పాటు చేసి 3 సంవత్సరాల నిబంధన కాకుండా నిరవధికంగా కొనసాగించి బదిలీలు చేయాలి.కెపిసిటీ టూ పే నిభందనలకు సంబంధం లేకుండా ఉద్యోగుల జీతభత్యాలను డి ఎ ఎస్ పీ ద్వారా నిరవధికంగా చెల్లించాలి.ప్రస్తుతము పనిచేయుచున్న ఆసిస్టెంట్ ఎగ్జికిటివ్స్, సెల్స్మెన్లను మరియు కంప్యూటర్ ఆపరేటర్లను సీనియార్టీ ప్రాతిపదికన జిల్లాలో ఖాళీగా ఉన్న సి.ఇ.ఓ పదవులను వీరిని భర్తీ చేయాలి.ఆసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్స్ పదవులకు మాత్రమే డిలేక్ ద్వారా రిక్రూట్మెంట్ జరగాలి. పై మా న్యాయమైన కోరికలను మరియు సమస్యలను పెద్ద మనసు తో పరిష్కారించగలరు లేక పరిష్కారానికి కృషి చేయగలరని కోరుతున్నామన్నారు అనంతరం కలెక్టరేట్ నుంచి ధర్నా చౌక్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కర్నూలు : కర్నూలు నగరం,మెడికల్ కళాశాల వద్ద మంగళవారం హోర రోడ్డు ప్రమాదం జరి గింది.వివరాలు ఇలా ఉన్నాయి...కర్నూ లు నగరం,సంజయ్ గాంధీనగర్ కు చెంది న సూర్యపోగు మదన్ కుమార్ అలియా న్ చిన్న (34) గతంలో ఎల్ ఐసీలో పనిచే శాడు.నేడు అతను సర్వీస్ సెంటర్ నుం డి ద్విచక్ర వాహనంను తీసుకుని రాజవి హార్ మీదుగా

జిల్లా కలెక్టరేట్,సంజయ్ గాంధీ నగర్ లోని తన గృహానికి బయల దేరాడు.మార్గమధ్యంలో మెడికల్ కళా శాల ప్రాంతంలో జయరాజ్ స్ట్రీట్స్ (గ్లూకా- 39-హౌజాగ్-5220) బస్సు అతివేగంతో వెను కనైపు నుంచి ఢీకొనడంతో (ప్రమాదం జరి గింది.ప్రమాదంలో మదన్ కుమార్ తలపై బస్సు వెళ్లడంతో తలఛిద్రం అయి,అక్కి డికక్కడే మృతి చెందాడు.మృతుడికి భా ర్య కుమారుడు.(ప్రస్తుతం భార్య ఏడు నె ల నల గర్భిణీగా ఉంది.సమాచారం తెలు సుకున్న (ట్రాఫిక్ పోలీసులు ఘటన స్థలా నికి చేరుకుని,మృత దేహాన్ని (ప్రభుత్వ నై ద్యశాలకు తరలించారు.మృతుడి తల్లి పిర్యాదు మేరకు (ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

బిజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా

విక్రాంత్ పాటిల్,కర్నూలు జిల్లా ఎస్పీ

కర్నూలు : బిజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చే యాలని జిల్లా పోలీసులకు కర్నూలు జి ల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదే శించారు. మంగళవారం జిల్లాలో (ప్రజల భద్రత,శాం తిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు 'బిజిబుల్ పోలీసింగ్'కార్యక్రమాన్ని విస్తృ తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు (ప్రజలకు మరింత చేరు వవుతూ,నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పిం చడం వంటి చర్యలు చేపడుతున్నారు.

వాహనాల తనిఖీలు :

అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.ముఖ్యంగా నిషేధిత వస్తువులు,గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన :

(ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు.తెలియని లింకులను క్లిక్ చేయవద్దని,వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచిస్తున్నారు.

రహదారి భద్రత నిబంధనలు :

రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా (ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారు (డైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పృహ చేస్తున్నారు.

రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు :

మైనర్ (డైవింగ్ చేయకూడదని,సెల్ ఫోన్ (డైవింగ్,(డంకెన్ (డైవింగ్ వంటి (ప్రమా దకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని "హెచ్చరిస్తున్నా రు.అలాగే,ఆటోలలో పరిమితికి మించి (ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పృష్టం చేస్తున్నారు. (ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకుగాని,డయల్ 112కుగాని, లేదా డయల్ 100గాని సమాచారం ఇ వ్వాలని సూచిస్తున్నారు.

వరదలలో సర్వం కోల్పోయిన వృద్ధ దంపతులకు 58,630/- ఆర్థిక సహాయం అందజేసిన ఆల్ మేవా

నంద్యాల : సలీం నగర్ పీస్ ఫౌండేషన్, నంద్యాల ముస్లిం జేఏసీ ఇఫ్తేల చామకాలువ కు వచ్చిన వరదలలో సర్వం కోల్పోయిన హుస్సేన్ బి, షబీ వృద్ధ దంపతులకు ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రౌడ్ ఫండింగ్ ద్వారా సమాకూరిన 30,500/-, మరియు సలీం నగర్ పీస్ ఫౌండేషన్, నంద్యాల ముస్లిం జేఏసీ ల ఆధ్వర్యంలో వివిధ మసీదులలో వసూలైన 28,130 వెరసి 58,630/- లను ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు ఇంజినీర్ ఇమ్రాన్ పాషా, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్ ఎండి అబులైస్,జిల్లా (ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, సలీంనగర్ పీస్ ఫౌండేషన్ అధ్యక్షులు సమీవుల్లా ఖాన్, వైఎస్ (ప్రెసిడెంట్ నూర్, ముస్లిం జేఏసీ సలహాదారు ఆతావుల్లా ఖాన్ ల ఆధ్వర్యం లో వృద్ధ దంపతుల చేతికివ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ ఈ వృద్ధ దంపతులకు, మరియు ఈ (ప్రాంత వాసులకు (ప్రభుత్వం నుండి ఇవ్వబడివరకు ఎలాంటి సహాయం అందలేదు, కాబట్టి నంద్యాల ఎమ్మార్వో (ప్రభుత్వ సహాయం అందించి వారికి కొత్తగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.